**(DT 01)**

M.A. DEGREE EXAMINATION,
DECEMBER 2019.

First Year

Telugu

Paper I — PRESCRIBED TEXT

Time : Three hours Maximum : 70 marks

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. (a) ఈక్రిందివానిలో ఒకదానికి సమగ్రవ్యాఖ్య రాయండి. (10)

(i) అనిమిషకాంతయున్ నవలతాంత విభూషణలీల నల్లన
ల్లన వనకేళి లాలస విలాసగతిం జనుదెంచి ముందటం
గనియె మహాముని ప్రవరుఁ గౌశికుఁ గౌశిక చిత్తభీతి సం
జనన మహాతపశ్చరణ సంయత చిత్తు నిరస్త చిత్తజున్

(ii) కురుపతి భీష్మ కర్ణ కృపకుంభజ ముఖ్యులు మత్సముద్యమ
స్ఫురణము చూచి పార్థుడను బుద్ధిఁ గలంగఁగ బెట్టుగిట్టిం సం
గరమున నోర్చియేఁ బసులగ్రమ్మఱఁ దేరకయున్న నన్ను భూ
వరుడు సుహృజ్జనంబుఁ బరివారముఁ జిత్తములందు మెత్తురే?

(b) క్రిందివానిలో ఐదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. (10)

(i) పతులకడ నయునికి సతులకు ధర్మువు

(ii) వలవదు బుద్ధిమంతులు నవప్రియులైన ధరాధినాధులన్

(iii) కారణజన్మమై తను వికారము వచ్చినఁ బెంపుదప్పునే

(iv) యోధవీరులకెల్ల నుత్సవ మొనర్తు బాహుదర్పమొప్ప

(v) సర్పవేష్టిత చందనక్ష్మాజమట్లు

(vi) ప్రాచీపతి సుతుడు హరుడు బాహాబాహిన్

(vii) ఆ నదిపెంపు నుతింప శక్యమే

(viii) పూర్వజన్మకృతముల్గాబోలు నీ నెయ్యముల్

(ix) చిన్నిమఱదలి మోహంపుఁ జిన్నెలెఱిగి

(x) చెలి తప్పులె వాయు సఖము శిఖియను వార్తల్

2. (a) పాఠ్యభాగమాధారంగా దుష్యంతుని పాత్రౌచిత్యాన్ని పరిశీలించండి. (12½)

**లేదా**

(b) తిక్కన వర్ణనా వైశిష్ట్యాన్ని పాఠ్యభాగమాధారంగా పేర్కొనండి.

3. (a) బెజ్జమహాదేవి గుణగణాలను నిరూపించండి (12½)

**లేదా**

(b) కిరాతార్జునీయ మాధారంగా శ్రీనాథుని భక్తితత్త్వాన్ని తెలపండి.

4. (a) పాఠ్యభాగమాధారంగా రామరాజభూషణుడు చేసిన పాత్ర చిత్రణ గావించండి. (12½)

**లేదా**

(b) ''విజయవిలాసం'' నామసార్థక్యాన్ని నిర్ణయించండి.

5. (a) ''కన్యాశుల్కం''లోని గిరీశం గుణగణాలను విశ్లేషించండి. (12½)

**లేదా**

(b) కన్యాశుల్కంలోని సామాజిక పరిస్థితులను పరిశీలించండి.

---

**(DT 02)**

M.A. DEGREE EXAMINATION,
DECEMBER 2019.

First Year

Telugu

Paper IV — INTRODUCTION TO GENERAL LINGUISTICS

Time : Three hours Maximum : 70 marks

ఈక్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. భాష పుట్టుక – వికాసాలను పరిశీలించండి.

2. పాశ్చాత్య దేశాల్లో భాషాభివృద్ధిని గురించి పేర్కొనండి.

3. దక్షిణ ద్రావిడ భాషల వ్యాప్తిని నిరూపించండి.

4. పదం – సపదాంశాలను గురించి వివరించండి.

5. తెలుగులో వాక్య నిర్మాణం గురించి తెలియజేయండి.

6. అర్థ విపరిమాణం గురించి పేర్కొనండి.

7. వృత్తి మాండలికాలను గురించి పరిశీలించండి.

8. భాషా శాస్త్రంలోని వివిధ సంప్రదాయాలను విశదీకరించండి.

9. తెలుగులోని ఆదాన–ప్రదానాలను గురించి వివరించండి.

10. ఈక్రింది వానిలో నాల్గింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.

(a) మానవ భాషకున్న ప్రత్యేకతలు

(b) ధ్వనుల మార్పుల్లోని రకాలు

(c) ప్రాచ్య దేశాల్లో భాషాభివృద్ధి

(d) ఉత్తర ద్రావిడ భాషలు

(e) భాషా శాస్త్రం – చరిత్ర

(f) చేకూరి రామారావు

(g) బ్లూం ఫీల్డ్

(h) ధ్వనుల పట్టిక తయారు చేసే విధానం

**(DT 03)**

M.A. DEGREE EXAMINATION,
DECEMBER 2019.

First Year

Telugu

Paper III – OUTLINES OF TELUGU LITERATURE

Time : Three hours Maximum : 70 marks

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. తెలుగు సాహిత్యానికి సంబంధించిన యుగవిభజనను వివరించండి.

2. ప్రాఙ్నన్నయ యుగంలోని పద్య శాసనాలను పరిశీలించండి.

3. నన్నయ భారతాంధ్రీకరణ పద్ధతిని పేర్కొనండి.

4. ద్విపద సాహిత్యంలో పాల్కురికి సోమన స్థానాన్ని నిరూపించండి.

5. తిక్కన నిర్వచనోత్తర రామాయణం రచనావైశిష్ట్యాన్ని తెలపండి.

6. భాస్కర రామాయణ కర్తృత్వాన్ని పేర్కొనండి.

7. శ్రీనాథుని కవితారీతులను సమీక్షించండి.

8. మనుచరిత్రలోని కథ కథనాన్ని విశదీకరించండి.

9. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు రాయండి.

   (a) వాఙ్మయ శబ్దం పుట్టుక – వ్యాప్తి

   (b) పావులూరి మల్లన

   (c) బసవపురాణం

   (d) మంచన

   (e) రంగనాథరామాయణం

   (f) హరవిలాసం

   (g) జక్కన

   (h) దగ్గుపల్లి దుగ్గన

**(DT 04)**

M.A. DEGREE EXAMINATION,
DECEMBER 2019.

First Year

Telugu

Paper IV – STUDY OF TELUGU GRAMMAR, PROSODY AND POETICS

Time : Three hours　　　　Maximum : 70 marks

1. క్రింది వానిలో ఐదు సూత్రాలకు వ్యాఖ్యలు రాయండి. $(5 \times 3 = 15)$

   (a) యకారంబును, వువూవొవోలును దెలుఁగు మాటలకు మొదట లేవు.

   (b) ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికముగానగు.

   (c) ఇగ్లొరాయుగంతంబుల ప్రథమైక వచనంబునకు లోపంబగు.

   (d) హ్రస్వము మీది టి వర్ణంబునకు ముందు పూర్ణబిందువు బహుళముగానగు.

   (e) ఒకానొకచో నొక విభక్తికి మఱియొక విభక్తియునగు.

   (f) ఒకానొకచో జకారం బుభయంబునగు.

   (g) కొన్నియెడల ద్వంద్వంబునం బదంబుమీది చతపలకు సదవలు గానంబడవు.

   (h) చతుర్థికిం బొంటె వర్ణకంబునగు

   (i) భావద్వంద్వంబునం దొలిపదంబు ట వర్ణంబునకు లోపంబగు.

   (j) కొన్నియెడల నజడంబు తృతీయా సప్తములకును బహుత్వంబున ద్వితీయ చూపట్టెడి.

2. క్రిందివానిలో ఐదు ప్రయోగాలకు లక్షణపూర్వకంగా వివరణ రాయండి. $(5 \times 3 = 15)$

   (a) రాజునాజ్ఞ

   (b) బాలుర చేతను

   (c) అర్చిస్సు

   (d) మొసళ్ళు

   (e) వేగంటి

   (f) ప్రాణగొడ్డము

   (g) అప్పా చెల్లెంద్రు

   (h) ఆడిదె నీదు పందెము

   (i) విశ్వకర్ముడు

   (j) విరిఁబోడి

3. క్రింది వానిలో నాలుగు పారిభాషిక పదాలను వివరించండి

(4 × 4 = 16)

| | | | |
|---|---|---|---|
| (a) | తాలవ్యము | (f) | కర్మధారయము |
| (b) | తద్భవము | (g) | ప్రత్యయము |
| (c) | దేశ్యము | (h) | ఉపోత్తమము |
| (d) | క్వార్థము | (i) | క్లీబసమము |
| (e) | వర్గయుక్కు | (j) | ఔపవిభక్తికము |

4. క్రింది వానిలో మూడింటిని సోదాహరణముగా వివరించండి.

(3 × 4 = 12)

| | | | |
|---|---|---|---|
| (a) | వికల్పప్రాసము | (d) | ఋకార స్వరూపయతి |
| (b) | బిందుప్రాసము | (e) | వర్గయతి |
| (c) | ప్రాసమైత్రి ప్రాసము | (f) | మకారయతి |

5. క్రింది వానిలో మూడింటిని సోదాహరణంగా వివరించండి.

(3 × 4 = 12)

| | | | |
|---|---|---|---|
| (a) | శ్రమ | (d) | ఆవేగము |
| (b) | గ్లాని | (e) | స్మృతి |
| (c) | శంక | (f) | చపలత |

———————

**(DT 05)**

M.A. DEGREE EXAMINATION, DECEMBER 2019.

First Year

Telugu

Paper V — MODERN TRENDS IN TELUGU POETRY

Time : Three hours | Maximum : 70 marks

ఈక్రిందివానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. భక్తికవిత్వం పుట్టుక వికాసాలను వివరించండి.

2. స్మృతిగీతాలను గూర్చి సమీక్షించండి.

3. ప్రకృతి కవిత్వం తీరుతెన్నులను పరిశీలించండి.

4. అభ్యుదయ కవిత్వం ప్రాదుర్భావ వికాసాలను విశదీకరించండి.

5. హేతువాద కవిత్వం పరిణామ వికాసాలను నిరూపించండి.

6. దిగంబర కవితా వికాసాన్ని వివరించండి.

7. విప్లవ కవిత్వం వైవిధ్యాన్ని పేర్కొనండి.

8. పాశ్చాత్య కవితాధోరణులను గూర్చి తెలియజేయండి.

9. తుమ్మల సీతారామమూర్తి సాహితీ సేవను కొనియాడండి.

10. క్రింది వానిలో రెంటికి సమాధానాలు రాయండి.

    (a) విశ్వనాధ సత్యనారాయణ

    (b) జాషువ

    (c) కుందుర్తి

    (d) శివసాగర్

———————